ప్రజాశక్తి
ఆదివారం 5 జనవరి 2025
5
అనంతపురం

నార్పలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తింటున్న కలెక్టర్ వినోద్‌కుమార్

కళాశాలల్లో మధ్యాహ్న భోజనం

ప్రారంభం

ప్రజాశక్తి-నార్పల

జిల్లా వ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం శనివారం ప్రారంభం అయ్యింది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేస్తోంది. జిల్లాలో 23 జూనియర్ కళాశాలల్లో ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్ని మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. నార్పల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ శనివారం ప్రారంభించారు. స్వయంగా ఆయన విద్యార్థులకు భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం తిన్నారు. అనంతరం విద్యార్థులతో ఆయన మాట్లాడారు. కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు కలెక్టర్‌కు తెలిపారు. విద్యార్థులు బాగా చదవి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కళాశాల, పాఠశాల క్రీడా మైదానం ప్రహరీ కూలిపోయిందని, దానిని మరమ్మతులు చేయించాలని స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ రూ.6 లక్షలతో ప్రహరీ పనులు పూర్తి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివైఈవో వెంకటరమణ నాయక్, డిఎండబ్ల్యూఒ రామ సుబ్బారెడ్డి, సర్పంచి ఎం.సుప్రియ, తహశీల్దార్ అరుణకుమారి, ఎంపీడీవో గంగావతి, స్థానిక నాయకులు ఆకుల ఆంజనేయులు, ఆకుల విజయ్ కుమార్ (బాబు), ప్రిన్సిపాల్ బాలప్ప మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి, మండల విద్యా అధికారులు కృష్ణయ్య, నారపరెడ్డి, ఎస్ఐ సాగర్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసు మూర్తి, ఈవోఆర్‌డి శైలజ రాణి, మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్యామల, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, టిడిపి నాయకులు ఆకుల తేజా, అనిల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు సలేహ, మాజీ ఎంపీటీసీ వేణు, నాగభూషణ, గోపాల్, ప్రదీప్, బాషా, సొడల శ్రీధర్, కుళ్లాయప్ప, లోకేష్ పూర్వ విద్యార్థుల సంఘ కార్యదర్శి బాబా సలాం పాల్గొన్నారు.

సమస్యల వలయంలో ..

ఇండస్ట్రియల్ పార్కు

◆ విద్యుత్ అంతరాయం
◆ సరైన రహదారి కరువు
◆ నీటి వసతి అదే తీరు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమ ఏర్పాటు చేస్తే అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయని భావించి పరిశ్రమలను ఏర్పాటు చేస్తారు. అదే తీరులో రాప్తాడు మండలంలోని ఇండస్ట్రియల్ ఎంఎస్ఎంఇ పార్కులోనూ అనేక మంది అవుత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమలను ఏర్పాటు చేశారు. తీరా చూస్తే అక్కడ సరైన మౌలిక వసతుల్లేవు. విద్యుత్, రహదారి, నీటి వసతి ఏవీ సక్రమంగా లేవు. దీంతో అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసిన వారు సమస్యల వలయంలో చిక్కుకుని కొట్టుమిట్టాడే పరిస్థితి నెలకొంది.

రాప్తాడు మండలంలో ఎంఎస్ఎంఇ పార్కును 50.12 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. 319 ప్లాట్లు ఇక్కడ ఏర్పాటు చేశారు. ఇందులో 231 ప్లాట్లు కేటాయింపులు జరిగాయి. తక్కినవి జరగాల్సి ఉంది. మౌలిక సదుపాయల కల్పనకు ఎపిఐఐసి ఎనిమిది కోట్లు కేటాయించింది. ఈ పార్కును అప్పటి ఎపిఐఐసి ఛైర్మన్‌గా ఉన్న మెట్టుగోవిందరెడ్డి స్వయంగా పరిశీలించి అభివృద్ధి చేస్తున్నట్టు కూడా ప్రకటించారు. ఇంత వరకు అక్కడ అన్నీ రకాల వసతుల కల్పన జరగలేదు. పరిశ్రమలకు ప్రత్యేకంగా విద్యుత్ సౌకర్యం కల్పించాల్సి

ఉంటుంది. కాని ఈ పార్కును వ్యవసాయ విద్యుత్ లైన్‌నే ఇవ్వడంతో ఎప్పుడు కరెంటు పోతుందో... ఎప్పుడు ఉంటుందో తెలియకుండా ఉంది. ఒక్కోసారి ఉన్నట్టుండి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుండటంతో ఉత్పత్తి మధ్యలో యంత్రాలు ఆగిపోవడం వల్ల నష్టం వాటిల్లుతోందని పారిశ్రామిక యజామన్యాలు విచారం వ్యక్తం చేస్తున్నాయి. సరైన రహదారి సౌకర్యం కూడా దీనికి లేదు. దీంతో సరుకు రవాణాలోనూ ఇబ్బందులు తలెత్తుతూనే ఉన్నాయి. ప్రధాన రోడ్డు నుంచి ఇండస్ట్రియల్ పార్కులోకి వాహనాల రాకపోకలకు రహదారి ఏర్పాటు జరగాల్సి ఉంది. ఇక నీటి వసతి కల్పిస్తామని ఆనాడు హామీనిచ్చారు. ఇప్పటికీ పూర్తి స్థాయిలో నీటి వసతి ఏర్పాటు పనులు పూర్తవలేదు. ప్రభుత్వం అన్నిరకాలుగా అండదండలతో ఉంటుందని భావించి పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఇప్పటికీ అవి పూర్తవకపోవడంతో పరిశ్రమల యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మౌలిక సదుపాయల కల్పనపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధానంగా విద్యుత్ సౌకర్యమైన ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే అంతరాయం ద్వారా కలిగే నష్టాలను అధిగమించవచ్చునని చెబుతున్నారు.

గర్భస్థ లింగ నిర్ధారణ నేరం

నిషేధిత చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలి

కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నేరమని, ఇందుకు సంబంధించిన నిషేధిత చట్టంను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం అమలుపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్నిఅదనపు జిల్లా జడ్జ్ శోభారాణితో కలిసి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై విస్తతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ సెంటర్లు నిబంధనల మేరకు పని చేసేలా చూడాలన్నారు. గర్భంలో ఉన్న బిడ్డ ఆడ, మగ అని స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు చెప్పేందుకు వీల్లేదన్నారు. దీనిని అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అదనపు జిల్లా జడ్జ్ శోభారాణి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై గ్రామాల్లోని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు లీగల్ సర్వీసెస్ అథారిటీ నుంచి సహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥ఈబి.దేవి, స్త్రీ వ్యాధి నిపుణులు డా॥శంషాద్ బేగం, పోలీస్ శాఖ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.వెంకటేశులు, ఆర్డీటీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేశ్, రెడ్స్ సంస్థ భానుజ, మాస్ మీడియా అధికారి త్యాగరాజు, గంగాధర్, వేణుగోపాల్, లీగల్ అడ్వయిజర్ ఆషారాణి పాల్గొన్నారు.

రుణ మంజూరు లక్ష్యాలను పూర్తి చేయండి

బిసి యాక్షన్ ప్లాన్ 2024-25 పరిధిలో ఒబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం కింద బ్యాంకులకు కేటాయించిన రుణాల మంజూరు లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో స్వయం ఉపాధి పథకం కింద ప్రత్యేక జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిసి యాక్షన్ ప్లాన్ 2024-25 కింద ఒబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం కింద జిల్లాకు 1,728 యూనిట్లు మంజూరు అయ్యాయని, దీనికి జిల్లాలో 13 బ్యాంకుల పరిధిలో యూనిట్‌ల కింద లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. దీని కోసం ఈనెల 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఆన్లైన్లో సైట్ ఓపెన్ అవుతుందన్నారు. మీసేవ, సచివాలయంలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ సమావేశంలో బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఎల్డీఎం నర్సింగరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఫిషరీస్ టిడిపి శ్రీనివాస్ నాయక్, డిసిసిబి సీఈవో సురేఖ రాణి, బ్యాంకర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న డిఇఒ ప్రసాద్‌బాబు

గణితాన్ని ఇష్టపడి నేర్చుకోవాలి

డిఇఒ ప్రసాద్‌బాబు

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

గణితాన్ని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని డిఇఒ ప్రసాద్‌బాబు సూచించారు. శనివారం నగరంలోని సైన్స్ సెంటర్‌లో డిప్యూటీ డిఇఒ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ విద్యార్థులు గణితాన్ని ఇష్టపడి నేర్చుకోవాలన్నారు. గణితంలో పట్టు సాధించిన వారు ఏ రంగంలోనైనా రాణిస్తారన్నారు. అనంతరం వ్యాసరచన, వకృత్వ క్విజ్, గణిత శాస్త్ర ఎగ్జిబిషన్‌లో ప్రతిభ కనబరిచిన జిల్లావ్యాప్తంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు జిఎల్ఎన్.ప్రసాద్, కిరణ్, సైన్స్ సెంటర్ క్యూరేటర్ మురళీకృష్ణ, సర్వశిక్ష అభియాన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్జీసీ రీజినల్ కోఆర్డినేటర్ అనంత భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, కార్యదర్శి శివప్రసాద్, జిల్లా గణిత ఫోరం కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ సిఇఒ రామచంద్రారెడ్డి

ఎపి సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా చేయాలని జెడ్పీ సిఇఒ రామచంద్రారెడ్డి సూచించారు. శనివారం రాయదుర్గం మండలంలో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం నిర్వహణను పరిశీలించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థలకు సంబంధించిన సభ్యత్వ సర్వే, హౌస్‌హోల్డ్ సర్వేలో వస్తున్న సమస్యలపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కొండన్న, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ హరికృష్ణానాయక్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన మహిళా కానిస్టేబుల్ అభ్యర్థుల పరీక్షలు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన జిల్లాలోని మహిళా అభ్యర్థులకు శనివారం నగరంలోని నీలం సంజీవరెడ్డి మైదానంలో పిఎంటి, పిఇటి పరీక్షలు నిర్వహించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఆధునిక ఆర్‌ఎఫ్ఐడి కంప్యూటరైజ్డ్ టెక్నాలజీతో పకడ్బందీ ఏర్పాట్లతో పరీక్షలు కొనసాగించారు. ఇందులో భాగంగా మహిళా అభ్యర్థులకు మొదట సర్టిఫికెట్లు పరిశీలించారు. తర్వాత బయోమెట్రిక్ తీసుకున్నారు. అనంతరం ఫిజికల్ మెజర్‌మెంట్స్, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులు చేశారు. ఏదైనా సమస్యలపై అప్పీల్ చేసుకునే వారు రిక్విజేసేన్ రాసి ఇచ్చి జనవరి 17న అప్పీలుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జగదీష్, అదనపు ఎస్పీలు డివి రమణమూర్తి, ఇలియాజ్ బాషా (ఎఆర్), పలువురు డీఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, ఐటి కోర్ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పరుగు తీస్తున్న మహిళా కానిస్టేబుల్ అభ్యర్థులు

రాష్ట్రానికి బిజెపి ద్రోహం

ప్రధాని మోడీ పర్యటనను నిరసించాలి : సిపిఎం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సమావేశంలో పాల్గొన్న సిపిఎం నాయకులు

గత పదేళ్లుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి అడుగడుగునా ద్రోహం చేస్తోందని సిపిఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిన ప్రధాని మోడీ ఈ నెల 8వ తేదీన రాష్ట్రంలో పర్యటిస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ ఆ పర్యటనను నిరసించాలని పిలుపునిచ్చారు. శనివారం స్థానిక గణేనాయక్ భవన్‌లో సిపిఎం జిల్లా కమిటీ సమావేశాన్ని అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ మాట్లాడుతూ విభజన చట్టంలో భాగంగా కడప ఉక్కు పరిశ్రమను రూ.20 వేల కోట్ల పెట్టుబడి అంచనాతో 20 లక్షల టన్నుల సామర్థ్యంతో, ప్రత్యక్షంగా 25 వేలు, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిపిస్తామని గత పది సంవత్సరాలుగా చెప్పిన బిజెపి ఇప్పుడు కడప ఉక్కు తమ పరిశీలనలేదని చేతులెత్తేసిందన్నారు. రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వకుండా పది సంవత్సరాలుగా మోసం చేసిన బిజెపి పాలన ఆంధ్ర ఎంపిల మద్దతుపై ఆధారపడిందన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీల ఊతకర్రల సాయంతో మూడోసారి కేంద్రంలో అధికారంలో ఉండికూడా రాష్ట్రానికి బిజెపి అన్యాయం చేస్తోందంటే అందుకు రాష్ట్రంలో అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలే కారణమన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామంటూ తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలను నమ్మించి బీజేపీ ద్రోహం చేసిందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడుతూ బిజెపి పది సంవత్సరాలుగా ప్రత్యేక హోదాపై పూటకోమాట మార్చి రాష్ట్ర ప్రజలను నట్టేటముంచిందని విమర్శించారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరించే నిర్ణయం తీసుకుని తీరని అన్యాయం చేసిందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకునేందుకు రెండు సంవత్సరాలుగా కార్మికులు, ప్రజలు పోరాడుతున్న విశాఖకు ప్రధాని రావడం ఆంధ్రులను అగౌరవ పరచడమే అన్నారు. రాష్ట్రంలో ఓడరేవులు, రోడ్లు, రైల్వేలైన్లు ఆదాని కంపెనీకి అప్పగిస్తుందన్నారు. సోలార్, గాలిమరల విద్యుత్ ఉత్పత్తి పేరుతో రాయలసీమలో వేల ఎకరాల భూములను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తుంద న్నారు. ఇన్ని రకాలుగా ఆంధ్రప్రజలను దగా చేస్తున్న బీజేపీని నిలదీయాల్సిన టిడిపి, జనసేన వారి సేవలో తరిస్తుండడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్షంలో ఉండి కూడా కేంద్రం చేస్తున్న అన్యాయంపై ఒక్క మాట మాట్లడలేని స్థితిలో వైసీపీ ఉందన్నారు. కడప స్టీల్ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని చెప్పి ఆంధ్రలో ప్రధాని పర్యటించడం తెలుగువారి ఆత్మాభి మానాన్ని దెబ్బతీయడమే అన్నారు. జనవరి 8న ప్రధాని ఆంధ్రప్రదేశ్ పర్యటనను నిరసిస్తూ ఈ నెల 7న జిల్లా కేంద్రాల్లో ప్రజలతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాల రంగయ్య, ఎస్.నాగేంద్ర కుమార్, వి,సావిత్రి, బి.శ్రీనివాసులు, వి.రామిరెడ్డి, ఆర్.చంద్రశేఖర రెడ్డి, ఎం.కృష్ణమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.నాగమణి, టి.రామాంజి నేయులు, తరిమెల నాగరాజు, వై.వెంకట నారాయణ, వి.నిర్మల, బి.అచ్యుత ప్రసాద్, బి.మల్లికార్జున, ఎం.మారుతీ ప్రసాద్, ముత్తుజా, ఓతూరు పరమేష్, కసాపురం రమేష్ పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపును పర్యవేక్షిస్తున్న పోలీసులు, అధికారులు

రాయదుర్గంలో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు మెయిన్ రోడ్డు పక్కన ఉన్న ఫుట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణలను పోలీసుల సమక్షంలో శనివారం తొలగించారు. ఇందులో భాగంగా అక్రమంగా నిర్మించిన షెడ్లు, ఇనుప రేకుల షీట్లు, తడకలను అధికారులు తీసివేయించారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ జయనాయక్ మాట్లాడుతూ చిరు వ్యాపారుల పొట్ట కొట్టడం తమ ఉద్దేశం కాదన్నారు. అయితే షెడ్డుకు ముందు బాగాన ఇనుప రేకుల షీట్లు, తడకలు ఇతర కట్టడాలను ఏర్పాటు చేసి ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం వల్ల ప్రజలు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. అంతేగాక చిరు వ్యాపారుల వద్ద కొనుగోలు కోసం వచ్చిన కొనుగోలుదారులు రోడ్లపైనే తమ వాహనాలను నిలిపించడం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందన్నారు. కావున వ్యాపారులు ఎక్కడైతే షెడ్లు, బంకులు ఏర్పాటు చేసుకున్నారో వాటిని మించి ముందుకు రాకూడదన్నారు. కూరగాయల మార్కెట్, గాంధీ చౌక్, రాణి సత్రం ఎదుట, వినాయక కూడలి, తేరువీధి, బళ్లారి బస్టాప్, లక్ష్మీ బజార్ కూడలి మొదలైన చోట్ల రోడ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న ఆక్రమణలను తొలగించుకోవాలని సూచించారు.

పరిశ్రమల ఏర్పాటుకు 35 శాతం రాయితీ

ప్రజాశక్తి-గుత్తి

ప్రధానమంత్రి ఆహార శుద్ధి క్రమబద్ధీకరణ (పిఎంఎఫ్ఎంఈ) పథకం కింద ఆసక్తి ఉన్న వారు 35 శాతం రాయితీపై పరిశ్రమలు ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉద్యానవన అధికారిణి మిత్రవింద మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18ఏళ్లు నిండిన ఔత్సాహిక వ్యాపారవేత్తలు, యువత, నిరుద్యోగులు,మహిళలు, రైతులు, డ్వాక్రా సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లోని వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అర్హులు చిన్నపాటి కుటీర పరిశ్రమ ద్వారా స్వయం ఉపాధి పొందడమే కాకుండా నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చున్నారు. పరిశ్రమ విలువలో లబ్ధిదారులు 10 శాతం వాటా భరిస్తే 35 శాతం ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. మిగిలిన 55 శాతం బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. పూర్తి వివరాలకు సెల్..95534 26060 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఎస్ఎఫ్ఐ పోరాటాలతోనే మధ్యాహ్న భోజనం

విద్యార్థులతో కలిసి సంబరాలు

ప్రజాశక్తి-గుత్తి

భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడంపై ప్రిన్సిపాల్ మీనాక్షి సమక్షంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా కేక్ కోసం పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్ మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. పోరాటాలు చేస్తున్న నాయకులపై ప్రభుత్వం కేసులు పెట్టిందని గుర్తు చేశారు. నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ, అధ్యక్ష కార్యదర్శులు బాలాజీ, దను, నాయకులు చరణ్, రాజేష్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సంబరాలు చేసుకుంటున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థినులు

పన్నుల చెల్లింపు కోసం బెదిరింపులు తగదు

ప్రజాశక్తి-గుత్తి

కౌన్సిల్ మీట్‌లో సభ్యులు

కౌన్సిల్ మీట్‌లో సమస్యలపై నిలదీస్తున్న సభ్యులు

మున్సిపాలిటీకి సంబంధించి ఇంటి పన్ను, నీటి పన్నులు చెల్లించని వారిని మహిళా సంఘాల నుంచి తొలగిస్తామని అధికారులు బెదిరించడం తగదని మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ బి.వరలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సభా మందిరంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబీ అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాగానే వైస్ ఛైర్ పర్సన్, పలువురు కౌన్సిలర్లు సమస్యలపై అధికారులను నిలదీశారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కాక పోయిన ప్రజలు ఆస్తి పనులు చెల్లిస్తున్నారని కొందరు పేదలు చెల్లించకపోవడంతో ఎందుకు బెదిరిస్తున్నారని బి.వరలక్ష్మి అధికారులపై మండిపడ్డారు. అలాగే సమావేశంలో అజెండాలోని అంశాలను కుదించాలన్నారు. గాంధీ కూడలి నుంచి సాయిబాబా గుడి వరకు దాదాపు రూ.35 లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మించాలని గతంలో టెండర్ కూడా అయిందని ఎందుకు పనులు ప్రారంభించలేదని కౌన్సిలర్ ఎస్.ఫారూఖ్ అన్నారు. పేదల నుంచి కొళాయిల కనెక్షన్ కోసం అధికారులు అధికంగా డబ్బులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. జగనన్న కాలనీల్లో 275 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇచ్చారు కానీ స్థలాలు చూపలేదని కౌన్సిలర్లు వరద, వెంకటరమణ,ఖాజా ఖాన్, అన్నారు.జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కౌన్సిలర్ వాల్మీకి శివ చెప్పారు. పైప్ లైన్ మరమ్మతుల కోసం ప్రతిసారి లక్షల లక్షలు నిధులు కేటాయిస్తున్నారని శాశ్వత పరిష్కారం కోసం నిధులు కేటాయించాలని కౌన్సిలర్ అరవింద్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ పి.రాంబాబు, డిఇఇ హేమచంద్ర, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మహబూబ్‌బాషా, ఆర్ఒ సంతోష్‌కుమార్, ఆర్ఐ షేక్షావలి, రవికిరణ్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

'కిశోరి వికాసం'లో వక్తలు

ఉరవకొండలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-ఉరవకొండ

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యాధికారులు సూచించారు. శనివారం మండలంలోని పెద్దకౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న రేణుమాకులపల్లి గ్రామంలో వైద్యాధికారులు డాక్టర్ పివి అనికేత్, డాక్టర్ లక్ష్మీచందన ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు రోజూ తప్పనిసరిగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా అందుబాటులో ఉండే మునగాకును వారంలో రెండు, మూడు సార్లు తీసుకోవాలన్నారు. ఇకపోతే బాల్య వివాహాలు చేయరాదన్నారు. తద్వారా అనేక పరిణామాలు దారి తీస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి, ఆరోగ్య సహాయకుడు ఎం.ప్రసాద్‌రావు, ఎంఎల్‌హెచ్‌పి మౌనిక, ఎఎన్‌ఎం నాగమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు ఎస్.నాగలక్ష్మి, కె.చాముండేశ్వరి, ఆశా కార్యకర్త జయమ్మ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : మండల కేంద్రంలో తహశీల్దార్ బాలాజీరాజు ఆధ్వర్యంలో శుక్రవారం బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ముందుగా బాల్య వివాహాల అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నివారించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాల్య వివాహాలకు పాల్పడితే చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించినా, చేసినా రెండేళ్ల జైలుశిక్షతోపాటు రూ.లక్ష జరిమానా విధించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సిడిపిఒ సౌజన్య, ఎంపిడిఒ బి.శకుంతలమ్మ, వైద్యాధికారి డాక్టర్ తేజస్విని, మండల విద్యాశాఖాధికారి ఓబుళపతి, ఇఒఆర్‌డి సురేష్‌బాబు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నారాయణమ్మ, రామలక్ష్మి, లక్ష్మీదేవి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నార్పల : కిశోర వికాసం శిక్షణలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని స్థానిక సిడిపిఒ కార్యాలయంలో సిడిపిఒ భారతి ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం, రక్తహీనత వంటి అంశాలపై వివరించారు. అనంతరం బాల్యవివాహాలు, రక్తహీనతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం తిప్పమ్మ, మహిళా పోలీసులు, ఎఎన్‌ఎంలు, అంగన్వాడీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సూపర్‌వైజర్లు సునాలిని, మధుమాలిని, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : కిశోరి వికాసం శిక్షణలో భాగంగా శనివారం మండలంలోని కల్లుమడి 6వ అంగన్వాడీ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్ర పరిధిలోని చిన్నారులకు ప్రీస్కూల్ కిట్లు, పుస్తకాలు, కథల పుస్తకాలు, పిల్లలకు ఆటపాటల విద్యపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

రాప్తాడు : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వనజ అక్కమ్మ ఆధ్వర్యంలో శనివారం కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కృష్ణమాచారి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం రాష్ట్రంలోనే మొదటిసారిగా జిల్లాలోనే ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. అనంతరం సెల్ఫ్ డిఫెన్స్‌పై కరాటే కోచ్ హరికృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ధనలక్ష్మి, ఉరవకొండ సిడిపిఒ బి.ఎన్.శ్రీదేవి, చైల్డ్ హెల్ప్‌లైన్ కేస్ వర్కర్ జి.సుహాసిని, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరులో మాట్లాడుతున్న వక్తలు

పెద్దవడుగూరు : మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిడిపిఒ సబాబేగం, ఎంపిడిఒ నరసింహారెడ్డి, ఎస్‌ఐ ఆంజనేయులు, ఎంఇఒ మునిస్వామి, గురుప్రసాద్ మాట్లాడుతూ బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా వేసే ప్రతి అడుగులో సమష్టి కృషితో చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమర్నాథ్, వెంకటలక్ష్మి, శంషాద్ బేగం, హేమలత, జయమ్మ, దస్తగిరి అమ్మ, నాగరాణి, సచివాలయ సిబ్బంది వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్స కేంద్రం సీజ్

ఆర్‌ఎంపి క్లినిక్‌ను మూసివేస్తున్న అధికారులు

అనంతపురం : గుమ్మఘట్ట మండలంలోని భూపసముద్రంలో ఆర్‌ఎంపి క్లినిక్‌ను సీజ్ చేసినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి ఇబి.దేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మసముద్రం మండలంలోని రాయలప్పదొడ్డి గ్రామానికి చెందిన జ్యోతిబాయి తీవ్ర జ్వరం, నొప్పులతో గుమ్మఘట్ట మండలం భూపసముద్రం గ్రామంలో ఉన్న ఆర్‌ఎంపి దగ్గరికి వెళ్లారు. దీంతో ఆర్‌ఎంపి ఇంజక్షన్ వేశారు. అయితే ఇంజక్షన్ వికటించడంతో అనంతపురంలో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషయమించి జ్యోతిబాయి మృతిచెందింది. విషయం తెలుసుకున్న డిఎంహెచ్ఒ ఇబి.దేవి భూపసముద్రం వెళ్లి ఆర్‌ఎంపి క్లినిక్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు.

'ఉపాధి'లో అవినీతిని అరికట్టాలి

నార్పల : మండలంలో చేపట్టిన ఉపాధి హామీ పనుల్లో చోటు చేసుకుంటున్న అవినీతి, అక్రమాలను అరికట్టాలని సిపిఐ నాయకులు కోరారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ సుధీర, ఇఒఆర్‌డి శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి శ్యామలకు సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ, మండల నాయకులు తుపాకుల భాస్కర్, పొన్నతోట రామయ్య, శ్రీధర్‌బాబు, కుళ్లాయప్ప, నరేంద్రస్వామి, జన సైనికులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో మౌలిక వసతులు కల్పించాలి

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో మౌలిక వసతులు కల్పించాలని గ్రంథాలయ అధికారిణి జీవన శనివారం నిర్వహించిన గ్రామసభలో వినతిపత్రం అందజేశారు. గ్రంథాలయానికి ప్రహరీతోపాటు మరుగుదొడ్డి నిర్మించాలని, నీటి వసతి కల్పించాలని కోరారు.

స్కూల్ కమిటీ సమావేశం

సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

పుట్లూరు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో కమిటీ ఛైర్మన్ నారాయణస్వామి అధ్యక్షతన శనివారం స్కూల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లల విద్యాభివృద్ధి, భోజనం, వసతులు, మైదానం, పిచ్చి మొక్కలు తొలగించే విధానంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఓబుల్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

డాక్టర్‌కు సీమంతం చేస్తున్న అతిథులు

బుక్కరాయసముద్రం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆసుపత్రి ఛైర్మన్, ఎంపిపి దాసరి సునీత సూచించారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇదివరకే ఆసుపత్రికి సంబంధించిన కమిటీ హాల్ నిర్మాణం, ఇతర సదుపాయాలకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యాధికారిణి స్వాతికి సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి స్వాతిలక్ష్మి, మండల డెవలప్‌మెంట్ ఆఫీసర్ సొలమన్‌రాజ్, ఆసుపత్రి కమిటీ సభ్యులు కొండమ్మ, పసలూరు సర్పంచు కల్పన, ఆయుష్ డాక్టర్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి కల్లూరు అంగన్వాడీ కేంద్రం ప్రదర్శన

ప్రజాశక్తి-గార్లదిన్నె

రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న అంగన్వాడీల ప్రదర్శనకు మండలంలోని కల్లూరు అంగన్వాడీ-6 కేంద్రానికి చెందిన ప్రదర్శన ఎంపికైంది. ఇసిసిఇ డేలో భాగంగా శనివారం మండలంలోని కల్లూరు 6వ అంగన్వాడీ కేంద్రంలో సామూహిక సీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ ఉమాశంకరమ్మ, సూపర్‌వైజర్ జ్యోతి, జిల్లా కో ఆర్డినేటర్ రామ్మోహన్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం పరిధిలో చిన్నారులకు డిపార్ట్‌మెంట్ ప్రీస్కూల్ కిట్లు, పుస్తకాలు, కథల పుస్తకాలు అందజేయడంతోపాటు పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను బోధిస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండా రోజూ ఉదయం వాట్సప్ ద్వారా వచ్చే ప్రథమ రిమోట్ లెర్నింగ్ మెసేజెస్ వీడియోస్ ద్వారా పిల్లలకి ప్రీస్కూల్ విద్య నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతం చేస్తున్న అంగన్వాడీలు

గాంధీ హరిజన హాస్టల్ స్థల సమస్యను పరిష్కరించాలి

వినతిపత్రం అందజేస్తున్న గాంధీ హరిజన హాస్టర్ కమిటీ సభ్యులు

ప్రజాశక్తి-ఉరవకొండ

పట్టణంలోని గాంధీ హరిజన హాస్టల్ స్థలానికి సంబంధించిన సమస్యను పరిష్కరించాలని హాస్టల్ కమిటీ సభ్యులు కోరారు. శనివారం పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో హాస్టల్ కమిటీ సభ్యులు తహశీల్దార్ మహబూబ్‌బాషాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరవకొండ పొలం సర్వే నెంబర్ 533 బి1లో 1.65 ఎకరాలు, 533-సిలో 1.02 ఎకరాల్లో దాదాపు 1960వ సంవత్సరంలో గాంధీ హరిజన హాస్టల్ ఏర్పాటైందన్నారు. అప్పటి నుంచి ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకుని అభివృద్ధి చెందారన్నారు. అలాంటి హాస్టల్ ఆస్తులను కొందరు వ్యక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం వారికి అనుకూలంగా అడంగల్‌లను తారుమారు చేసి మార్చుకున్నారన్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి హాస్టల్‌కు సంబంధించిన స్థల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు కోనాపురం ఎర్రిస్వామి, మీనుగ గోపాల్, మోపిడి వన్నూరుస్వామి, హావలిగి నాగేష్, సాకే బి.రమేష్, కొనకొండ్ల చిన్న అంజనేయులు, మాజీ ఎంపిపి బాట తిప్పేస్వామి, మీనుగ రామాంజనేయులు, రాంపురం చెన్నప్ప, కౌకుంట్ల సురేష్, చీకులగురికి ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

లూయీ బ్రెయిలీకి నివాళి

అనంతపురంలో మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

అంధుల లిపి నిర్మాత లూయీ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని జాతీయ అంధుల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం నగరంలోని రెవెన్యూ కళ్యాణమండలంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ లూయీ బ్రెయిలీ అంధుల కోసం ఓ లిపిని తయారు చేసి ఆ వర్గానికి దేవుడు అయ్యాడన్నారు. అంధులు ఎక్కడా నిరుత్సాహ పడకుండా బ్రెయిలీ ఆదర్శాలను అనుసరించుతూ, ప్రతిభకు పదును పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి, అంధుల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

పామిడి : స్పర్శతో అక్షరాలను గుర్తించే విధానం ద్వారా అంధులకు సకల విద్యలను అభ్యసించేందుకు దారిచూపిన మార్గదర్శకుడు లూయిస్ బ్రెయిలీ అని ప్రధానోపాధ్యాయులు రామ్‌కుమార్ అన్నారు. లూయీ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని భాగ్యలక్ష్మి, ప్రత్యేక ఉపాధ్యాయురాలు రమ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ పుట్లూరు-2 పాఠశాలలో లూయీ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 ప్రేమకుమార్, ఎంపిపిఎస్ మెయిన్ స్కూల్ హెచ్‌ఎం ఐఇఆర్‌పిలు సుదర్శన్‌రెడ్డి, వాణిశ్రీ, ఎంఆర్‌సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎపిటిఎఫ్ నేతలు

ఎపిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

పామిడి : స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎపిటిఎఫ్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు వెంకట్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు అనంతయ్య, అల్లాబకాష్, భాస్కర్‌రెడ్డి, రామ్మోహన్, కృష్ణారెడ్డి, హంపయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, రామాంజనేయులు, మహిళా ఉపాధ్యాయులు ప్రిస్కిల్లా, జ్యోతి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదాల పరిష్కార వేదికగా రెవెన్యూ సదస్సులు

విప్ కాలవ శ్రీనివాసులు

మాట్లాడుతున్న విప్ కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-డి.హీరేహాల్

గ్రామాల్లో నెలకొన్న భూ వివాదాలకు రెవెన్యూ సదస్సులు చక్కటి పరిష్కారం చూపుతాయని విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల పరిధిలోని గుడిసెలపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ పేరుతో ప్రజల భూములు లాక్కునేలా ప్రయత్నం చేసిందన్నారు. దీంతో తాము అధికారంలోకి వచ్చాక ఆ చీకటి ఉత్తర్వులను రద్దు చేసి రైతుల్లో నెలకొన్న భయాన్ని పోగొట్టామన్నారు. అంతేగాకుండా జగన్ ప్రభుత్వం అడ్డగోలు మార్పులతో రికార్డులను అస్తవ్యస్తంగా మార్చేసిందన్నారు. కావున ప్రస్తుత ప్రభుత్వం నిర్వహిస్తున్న సదస్సుల్లో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ దాసానాయక్, టిడిపి మండల కన్వీనర్ హనుమంతురెడ్డి, టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్ : మండల పరిధిలోని వైటి చెరువు గ్రామంలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 25 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందన్నారు. కావున రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి మల్లికార్జున, మండల సర్వేయర్ మారెప్ప, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పామిడి : గ్రామసభల్లో రైతుల నుంచి స్వీకరించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని ఆర్‌డిఒ శ్రీనివాసులు సూచించారు. శనివారం పామిడి తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన భూ వ్యత్యాసాలు, పేర్లు తప్పుగా ఉండే అర్జీలు సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఆర్‌ఐ విజయ్‌కుమార్, మండల సర్వేయర్ మురళీధర్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులపై వివక్ష తగదు


ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న సచివాలయ ఉద్యోగులు

ప్రజాశక్తి-పామిడి

సచివాలయ ఉద్యోగులపై కొనసాగుతున్న వివక్షను అరికట్టాలని సచివాలయ ఉద్యోగులు కోరారు. రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల జేఏసీ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆర్‌డిఒ శ్రీనివాసులు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ తేజోష్ణకు సచివాలయ ఉద్యోగులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలాధికారి, పింఛన్ పంపిణీ అనంతరం తనిఖీ విషయమై సచివాలయ ఉద్యోగిపై అమర్యాదగా వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు. ఇలాంటి అవమానకర ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు సాయినాథ్‌రెడ్డి, రవికుమార్, ఆంజనేయులు, ఎఎన్‌ఎం మహేశ్వరి, మహిళా పోలీస్ అరుణేశ్వరి, రాజేశ్వరి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ కృష్ణ, పద్మావతి, మమత, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

జడ్పిటిసి ప్రభావతమ్మకు చిన్నాన్న వియోగం

నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

జడ్పిటిసి ప్రభావతమ్మ చిన్నాన్న బిపి మల్లికార్జునగౌడ్ (70) మృతిచెందారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జడ్పిటిసికి సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, టిడిపి నాయకులు గోంచిగారి శివారెడ్డి, రామ్మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్‌రెడ్డి, రేషన్ డీలర్ కృష్ణ, పసులప్పగారి రామచంద్ర, వన్నూరుస్వామి, వడ్డే శ్రీనివాసులు, ఐటిడిపి మండల అధ్యక్షుడు ఎం.లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

'న్యూతనోత్సాహం'..

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఈ వారంలో కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టాం. అనేక ఆశలతో ఉత్సహపూరిత వాతావరణంలో ఈ వేడుకలు జరిగాయి. ప్రజల జీవితాల్లో మార్పు సంగతి ఎలాగున్నా వ్యాపారాలు కొన్ని మాత్రం బాగా జరిగాయి. అందులో ప్రధానంగా మద్యం వ్యాపారం పెద్దఎత్తున జరిగింది. రూ.21 కోట్ల వ్యాపారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జరిగింది. ఇక హోటళ్లు, బేకరీల సంగతి కూడా అదేతీరున సాగింది. ప్రత్యేక కార్యక్రమాల పేరుతో కొన్ని చోట్ల ఈవెంట్స్ నిర్వహణ కూడా కోట్లలోనే సాగింది. ప్రతి అంశాన్ని వ్యాపారమయంగా మార్చుకునే పద్ధతి ఈ నూతన సంవత్సర వేడుకల్లో సాగిందని చెప్పవచ్చు. హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీ ప్రత్యేక ఆఫర్లు పెట్టి మరీ వినియోగదారులను ఆకట్టుకునే ప్రయత్నం చేశాయి.

తాడిపత్రిలో మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్‌రెడ్డి స్వయంగా తాడిపత్రి పట్టణంలో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాల్లో మహిళలు, యువత పాల్గొన్నారు. మొత్తంగా కొత్త సంవత్సరం వేడుకలు వ్యాపారుల్లో ఉత్సాహన్ని నింపింది. కోట్లాలోనే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా టర్నోవర్ జరిగింది. ఇదే సందర్భంలో ఈ వేడుకలు కూటమి నేతల్లో అగ్గి రాజేసింది. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్‌రెడ్డి చేపట్టిన కార్యక్రమాలను హైదరాబాద్‌లోని మహిళా బిజెపి నాయకులు తప్పుబట్టారు. ఆ మరుసటి రోజే ఆయనకు సంబంధించిన బస్సులు రెండు దగ్ధమయ్యాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి నాయకులే తగులబెట్టారని ఆరోపించారు. ఇది వివాదానికి దారి తీసింది. ఆ తరువాత బిజెపి నాయకులు దీనిపై ప్రతి స్పందించడంతో ఇరువురి మధ్య రాజకీయ వేడిని రాజేసింది. నూతన సంవత్సరం ఆరంభంలోనే కూటమిలో కుంపటిని రాజేసింది. దీని వెనుక కాంట్రాక్టు సమస్యలు కూడా అంతర్లీనంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇవి మరింత దూరం పోతాయా అంతటితోనే ఆగిపోతాయా అన్నది చూడాల్సి ఉంది.

శనివారం నాడు ఒక కాంట్రాక్టర్ ఆత్మహత్య పెద్ద చర్చనీయాంశం అయ్యింది. అనంతపురం నగరంలో జనార్థన్‌రెడ్డి అనే కాంట్రాక్టర్ అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కాంట్రాక్టర్లను కలచివేసింది. గడిచిన కొంత కాలంగా కాంట్రాక్టర్ల పరిస్థితి దయనీయంగా ఉంది. చేసిన పనులకు బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలోనూ, అంతకు మునుపు ప్రభుత్వ హయాంలోనూ చేసిన పనులకు కొన్ని బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. అవి ఎంతటికీ క్లియర్ అవలేదు. అప్పులు చేసిన పనులు చేసిన కాంట్రాక్టర్ల పరిస్థితి దయనీయంగా మారింది. బ్యాంకుల్లో సైతం అప్పులు పెరుకుపోయి భారమై ఆత్మహత్య చేసుకునే వరకు వచ్చింది. ఇది జనార్థన్‌రెడ్డి ఒక్కరిదే కాదని, అందరి పరిస్థితి ఇదే రకంగా ఉందని కొంత మంది కాంట్రక్టర్లు జనార్థాన్‌రెడ్డి ఆత్మహత్యను చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా నిర్దిష్ట సమయంలో బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు. ఇప్పటి వరకు రైతు ఆత్మహత్యలు ప్రధానంశాలుగా జిల్లాలో ఉండేవని, ఇప్పుడు కాంట్రాక్టర్లవి మొదలయ్యాయని చెబుతున్నారు. గడిచిన ఐదేళ్లలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు చేపట్టినవి, అంతకు మునుపు ఆర్అండ్‌బి పనులు చేసినా అనేక బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వీరందరూ కూడా బిల్లులు ఎప్పుడొస్తాయా అని ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వీటికి ఏ రకమైన పరిష్కారం చూపుతుందో చూడాల్సి ఉంది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

యల్లనూరు : యల్లనూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

రేపు ధర్నా

గార్లదిన్నె : అనంతపురంలోని ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, సిపిఎం మండల కార్యదర్శి చెన్నారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కూడేరు మండలం రామచంద్రాపురం చెరువు నుంచి కోటంక, మర్తాడు చెరువులకు వస్తున్న నీటిని కొందరు రైతులు కాలువను పూడ్చి అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేరాలు ఘోరాలు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

బెలుగుప్ప : మండల పరిధిలోని అంకంపల్లి గ్రామానికి చెందిన కటువప్ప ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు, సామగ్రి దగ్ధమైన ఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. ఇంట్లో పనులు చేస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దీంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురై ఒకసారిగా బయటికి పరుగులు తీశారు. అయితే ఇంట్లోని టివి, ఫ్రిజ్, ఐదు బియ్యం బస్తాలు, వంట సామగ్రి, దుస్తులు కాలి బూడిదయ్యాయి. ఫలితంగా దాదాపు రూ.1.50లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

పామిడి : స్థానిక పెన్నానది నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 12 ఇసుక ట్రాక్టర్లను పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ యుగంధర్ మాట్లాడుతూ ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆలయంలో చోరీ

శింగనమల : మండల కేంద్రంలోని చెరువు కట్టపై వెలసిన దుర్గా ఆంజనేయ స్వామి ఆలయాల్లో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. రాత్రి గుర్తు తెలియని దుండగులు సుమారు కిలోల వెండితోపాటు అమ్మవారి పంచలోహాల విగ్రహాన్ని అపహరించుకెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

లారీ ఢీకొని మహిళకు గాయాలు

గుత్తి : పట్టణంలోని అనంతపురం రోడ్డులో రోడ్డు దాటుతున్న మహిళను లారీ ఢీకొనడంతో అంజినమ్మ తీవ్రంగా గాయపడింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. గుత్తి మండల పరిధిలోని కె.ఊబిచెర్ల గ్రామానికి చెందిన ఓబులరెడ్డి భార్య అంజినమ్మ పని నిమిత్తం గుత్తిలోని భారతీయ స్టేట్ బ్యాంక్‌కు వచ్చింది. బ్యాంకులో పని ముగించుకుని బయటకు వచ్చి రోడ్డు దాటుతుండగా అనంతపురం నుంచి గుత్తి పట్టణంలోకి వచ్చే లారీ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో అంజినమ్మ ఎగిరి రోడ్డు పక్కన పడి తలకు తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదంలో గాయపడిన అంజినమ్మను గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్సలకు అనంతపురం తీసుకెళ్లారు. కాగా ప్రమాదానికి కారణమైన లారీని, డ్రైవర్‌ను స్థానికులు పట్టుకుని గుత్తి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE: ANANTHAPURAMU
I.A. No:1366/2024 in O.S. No:63/2019
Between:
1. Manvi Sujatha and another ...Petitioners/Plaintiffs
And
Harihara and others ...Respondants/Defendants
Notice To Respondant No.3,4,5,7,9 & 10
R3. Madhuri, D/o.Rajendra Prasad, R/at.Plot No.F-301, Kalpatharu Residency-II, Road No.10, Jogars Park, Kalyan, Yerrawada, Pune-411006, Maharastra.
R4. Basava Prakash, S/o.Jogappa, R/at.H.No.5-91, Gonappa Veedhi, Amarapuram (P&M), Anantapuramu (Dt).
R5. Mahabaleswar, S/o.Jogappa, R/at.Plot No.A-804, Sivaranjani Apartments, Bansankari 3rd Stage, Bangalore South,
R7. N.lakshmi Narasimha Reddy, S/o.Narasimha Reddy, R/at.H.No.20/77, Mallinayasanapalli (V), Madakasira (M), Anantapuram (Dt).
R9. John Stephen S/o S.Shyam Raj, R/at H.No.114-09, 124 Street, South Ozone Park, Newyork,-11420, USA
R10. K.Devanad, S/o K.Narasanna R/at Flat No.403, S.S.Apartments, Ram Nagar, Ananthapuramu (P & Dt)
పై నెంబరు కేసులో రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తము 07-01-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
B.RAJASEKHAR Advocate
Ananthapuramu. Cell:9440289779.

IN THE COURT OF THE IInd ADDL.JUNIOR CIVIL JUDGE, ANANTHAPURAMU
O.S. No:296/2023
Between:
Canara Bank.(Rep by its authorized officer, T.Venkat Reddy Branch Manager, Canara Bank, Clock Tower Branch, Anantapuramu). ...Plaintiff
And
Surasura Venkatarayudu and another ...Defendants
Notice to Defendant No: 1&2
D1: Surasura Venkata Rayudu S/o Surasura Bala Sunkanna, O/o Zonal Manager, APIIC Ltd, Industrial Estate, Ananthapuramu, residing at D.No. 25- 1-489, 4th Cross, Postal Colony, Andhra Kesari Nagar, Nellore,
D2: Kunduru Vijaya Keshava Rao S/o Kunduru Gopal, O/o Zonal Manager, APIIC Ltd, Industrial Estate, Ananthapuramu, residing at H.No. 4-24, Cherlakothur, Govardhanagiri, Veldurthi Mandal, Kurnool Dist.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 24-01-2025 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE Ist ADDL.JUNIOR CIVIL JUDGE, ANANTHAPURAMU
O.S. No:947/2023
Between:
Canara Bank.(Rep by its authorized officer, Y. Obula Reddy, Branch Manager, Canara Bank, Old Town Branch, Ananthapuramu). ...Plaintiff
And
Rachamadugu Sravya and others ...Defendants
Notice to Defendant No: 1,2&3
D1: Y.Rachamadugu Sravya D/o Rachamadugu Sathyanarayana, residing at D.No. 20-97, Prabhakar Street, Old Town, Ananthapuramu
D2: Rachamadugu Sunanda W/o Rachamadugu Sathyanarayana, residing at D.No. 20-97, Prabhakar Street, Old Town, Ananthapuramu.
D3: Rachamadugu Sathyanarayana S/o R. Narayana Setty, residing at D.No. 20-97, Prabhakar Street, Old Town, Ananthapuramu
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 04-03-2025 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.

ప్రజాశక్తి క్యాలెండర్ల ఆవిష్కరణ

బొమ్మనహాల్ : మండలంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్‌డిఒ వసంతబాబు, తహశీల్దార్ మునివేలు శనివారం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు, ఉద్యోగులకు అండదండగా ప్రజాశక్తి దినపత్రిక నిలబడతూ వస్తోందన్నారు. అలాంటి పత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్యామ్, ఆర్‌ఐ బాలకృష్ణ, వీఆర్వోలు సుజాత, నాగరాజు, నరసింహమూర్తి, యుగంధర్, విఆర్‌ఎల నాయకుడు మారుతి, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : మండల కేంద్రంలోని తహశీల్దార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం ప్రజాశక్తి దినపత్రికను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఆర్‌ఐ విజయ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయాధికారి లీనా వసుంధర, వ్యవసాయశాఖ సిబ్బంది శ్రీనివాసులు, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి

రాయదుర్గం : రైతు ప్రయోజనాలకు నష్టం కలిగించే నల్ల వ్యవసాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. శనివారం రాయదుర్గంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ చట్టాలను రద్దు చేశామని కేంద్రం చెబుతూనే దొడ్డిదారిన అమలు చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఢిల్లీ హైకోర్టు కేంద్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసినా స్పందన ఏమాత్రం లేదన్నారు. రైతు వ్యతిరేక చట్టాలపై సమగ్ర విచారణ జరిపి పూర్తిస్థాయిలో నిర్మూలించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బేడ బుడగ జంగంలను ఎస్టీలుగా గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు, ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని కోరారు. కాగా ఈనెల 6, 7వ తేదీల్లో రాయదుర్గంలో జరగనున్న ఎఐవైఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ కుమార్, సిపిఐ, ఎఐవైఎఫ్, రైతు సంఘం ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజనాల స్థలాన్ని కాపాడాలని వినతి

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన స్థలాలను కాపాడాలని చెన్నంపల్లి టిడిపి నాయకులు మల్లికార్జునరెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చెన్నంపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గువ్వల వేణుగోపాల్‌రెడ్డి భార్య వెంకట లక్ష్మమ్మ పేరుపై 2024 ఆగస్టు 2న గ్రామకంఠం భూమి 775 చదరపు అడుగుల స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. వెంటనే విచారణ చేపట్టి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కడవకల్లు గ్రామ సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలోని కడవకల్లు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సర్పంచి రామాంజనేయులు, ఎపి కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు విటి రామాంజనేయులు కోరారు. ఈమేరకు శనివారం స్థానిక పంచాయతీ కార్యదర్శి ఈశ్వరమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడవకల్లులో ఈనెల 18, 19వతేదీల్లో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పెద్దఎత్తున జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున జాతరలో ప్రజలు, గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాటు చేయడంతోపాటు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు ఎన్.గోపాలకృష్ణ, మండల నాయకులు చిన్న కుళ్లాయప్ప, కడవకల్లు గ్రామ పెద్దలు బి.వెంకటరామిరెడ్డి, తలారి శివకేశవ, బాల నరసింహుడు, ఎం.దావీదు, హనుమంతు, బాషా, వలిబాషా, మరియమ్మ, రంగమ్మ, మేరీ, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంలో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు

కుందుర్పి మండలంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

విద్యార్థుల ఆకలి తీర్చడమే లక్ష్యం

ప్రజాశక్తి-రాయదుర్గం

విద్యను అభ్యసించే ఏ విద్యార్థి ఆకలితో ఉండకుండా చూడటమే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం లక్ష్యమని విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని విప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబు విద్యార్థుల భోజనంపై ప్రత్యేక కృషి సారించారన్నారు. విద్యార్థుల ఆకలి తీర్చడమొక్కటే ప్రభుత్వ లక్ష్యం కాదని.. నాణ్యమైన పౌష్టికాహారం అందించటంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విద్యార్థులకు ఏ విధమైన ఆహారం అందిస్తే దృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని ఇస్తుందో ఆలాంటి ఆహారాన్ని మెనూలో చేర్చినట్లు వివరించారు. అన్నం పెట్టడమే జీవిత ఆశయంగా డొక్కా సీతమ్మ తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. అలాంటి త్యాగశీలి సీతమ్మ పేరు మధ్యాహ్న భోజనానికి పెట్టడం ఎంతో ఆనందానిస్తోందన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో సుమారు రూ.18లక్షలతో నూతనంగా నిర్మించిన సరస్వతి కళావేదికను విప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు, మున్సిపల్ వార్డు సభ్యులు, టిడిపి నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురం రూరల్ : అనంతపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్న సిఎం చంద్రబాబు నిర్ణయం చారిత్రక నిర్ణయమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుందుర్పి : రాష్ట్రంలో ఏ విద్యార్థి ఆకలితో ఇబ్బందులు పడకుండా చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నారాయణస్వామి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంఇఒలు తిప్పేస్వామి, ఓబుళపతి, టిడిపి సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ : కంబదూరు మండలం టిడిపి కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ రోజు ఇంటర్మీడియట్ విద్యార్థులకు" డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం స్కీం "అమలుకు శ్రీకారం చుట్టగా,కంబదూరు మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు జ్యోతి ప్రజ్వలనగావించి భోజన పథకాన్ని ప్రారంభించిన టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, కరణం రామ్మోహన్ చౌదరి,స్థానిక టిడిపి నాయకులు దండా వెంకటేశులు,మాజీ సర్పంచి గాజుల శ్రీరాములు,తలారి ఎర్రిస్వామి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ : కళ్యాణదుర్గంలోని జూనియర్ కళాశాలలో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లికార్జున, తహశీల్దార్ భాస్కర్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శింగనమల : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు స్వయానా ఎమ్మెల్యే భోజనాన్ని వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నిర్మలాకుమారి, తహశల్దార్ సాకే బ్రహ్మయ్య, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు, డేగల కృష్ణమూర్తి, చిదంబరి దొర, అమ్మలదిన్నె శాలిని, రామాంజనేయులు, ఓబులేసునాయుడు, సత్యనారాయణ, పత్రా గొల్ల ఎర్రిస్వామి, ఎం.ఆదినారాయణ, కాయల సురేష్‌యాదవ్, రమణయాదవ్, శ్రీనివాసులు, మాసూలు చంద్రమోహన్, గుర్రం లక్ష్మీనారాయణ, పుచ్చకాయల రాము, చాకలి వెంకటేష్, పెద్ద నాగముని, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంపిటిసి టి.లక్ష్మీనారాయణ, మండల విద్యాధికారి పి.మల్లారెడ్డి, హెచ్‌ఎం వెంకటప్రసాద్, ప్రిన్సిపాల్ షేక్షావలి పాల్గొన్నారు

బొమ్మనహాల్ : మండలంలోని ప్రభుత్వ ఫెర్రర్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మండల విద్యాధికారి మల్లికార్జున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ శీనానాయక్, పిఎస్‌సి లక్ష్మి, టిడిపి నాయకులు మల్లికార్జున, అనిల్‌కుమార్, లాల్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నారాయణస్వామి, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు, తహశీల్దార్ లక్ష్మీనాయక్, ఎంపిడిఒ లక్ష్మీనరసింహా, ఎంఇఒ నరసింహారెడ్డి, జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని డిప్యూటీ కలెక్టర్ శిరీషా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఎంపిడిఒ శకుంతలాదేవి, ఎంఇఒ శ్రీదేవి, ఓబుళపతి, కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

'డొక్కా సీతమ్మ భోజన పథకం'లో వక్తలు

శింగనమలలో విద్యార్థులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

అధ్యాపకునిగా పని చేయడం వల్లే ఉన్నత స్థాయికి ఎదిగా..

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

ఎస్‌ఎస్‌బిఎన్ కళాశాలలో అధ్యాపకునిగా పని చేయడం వల్లే తాను రాజకీయంగా ఇంత ఎత్తుకు ఎదిగానని పల్లె రఘునాథ్‌రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని ఎస్‌ఎస్‌బిఎన్ కళాశాల మైదానంలో విద్యాసంస్థల ఆధ్వర్యంలో పరుచూరి రమేష్ బాబు అధ్యక్షత వహించిన పూర్వ విద్యార్థులు, పూర్వ ఆచార్యులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంరు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లె మాట్లాడుతూ ఉపాధ్యాయునికి ఉన్న గౌరవం ఎవరికి ఉండదని అందుకు తానే ఉదాహరణ అన్నారు. అమెరికాకు ఆంధ్రప్రదేశ్ మంత్రిగా వెళ్ళినప్పుడు అక్కడ తనకు అపూర్వ స్వాగతం పలకడానికి వచ్చిన వారంతా అమెరికాలో ఉన్నత స్థానంలో స్థిరపడిన వారిలో తనవద్ద చదువుకున్న విద్యార్థులే కావడం తనకు గర్వకారణం అని, తాను ఉపాధ్యాయునిగా పనిచేయడం వల్లనే ఆ గౌరవం దక్కిందన్నారు.

అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, నేటి సమాజంలో గురువులకు అత్యంత గౌరవప్రదమైన స్థానం ఉందన్నారు. తాను ఇంతటి మంచి ప్రతిష్ఠ కలిగిన ఎస్ ఎస్ బి ఎన్ కళాశాలలో చదువుకోలేక పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. తాను పుట్టి పెరిగిన కేరళలో తన విద్యాభ్యాసం సాగిందన్నారు. మా మామ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఈ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, విద్యాపరంగా తనకు చదువు చెప్పలేకపోయినా రాజకీయ రంగంలో ఆయన తనకు గురువుగా ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ రాజి ఐపీఎస్, యాసిన్, ఎస్ ఆర్ నాగభూషణం, రమేష్ బాబు ,కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రాజు, రామ్మోహన్, పూర్వ విద్యార్థులు చంద్రశేఖర్ గుప్త, పద్మనాభ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హిమకర్, భాగ్యలక్ష్మి, హరి కిషోర్ రెడ్డి, ముత్యాల రెడ్డి తాళంకి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సింధూరరెడ్డి, పల్లె రఘునాథ్‌రెడ్డి